నాగోల్ పోలీస్‌స్టేషన్‌లో మహిళా సిబ్బందిని సన్మానిస్తున్న ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, నాగోల్ పీఎస్ సీఐ పరశురాం

గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న విజయారావు, సరిత

మహిళలకు కుట్టు మిషన్లు, టీ సెంటర్ సామగ్రిని అందజేస్తున్న సామాజిక కార్యకర్త దోసపాటి రాము

సహనానికి ప్రతీక మహిళ

మన్సూరాబాద్, మార్చి 9: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాగోల్ డివిజన్ పరిధి రాక్‌హిల్స్‌కాలనీలోని రైస్ ఏటీఎం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సామాజిక కార్యకర్త దోసపాటి రాము ప్రాజెక్ట్ ప్రిష సంస్థ సహకారంతో 15 కుటుంబాలకు టీషాపు సామగ్రి, తోపుడు బండ్లు, కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా దోసపాటి రాము మాట్లాడుతూ.. రైస్ ఏటీఎం, ప్రాజెక్టు ప్రిష సంయుక్త ఆధ్వర్యంలో ఇప్పటి వరకు సుమారు 3 వేల మందికి వివిధ సామగ్రిలను అందజేసి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రిష ప్రతినిధి యశస్విని జొన్నలగడ్డ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ పోలీస్‌స్టేషన్‌లో..

నాగోల్ పోలీస్‌స్టేషన్‌లో ఎల్బీనగర్ జోన్ ఏసీపీ కృష్ణయ్య, నాగోల్ పోలీస్‌స్టేషన్ సీఐ పరశురాం ఆధ్వర్యంలో మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ కృష్ణయ్య మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమైందని తెలిపారు. మహిళా సిబ్బంది నిబద్ధత పనిచేస్తూ క్లిష్టమైన కేసులను పరిష్కరింపజేయడంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యతనివ్వాలి..

మహిళలు ఆరోగ్య రక్షణకు తగిన ప్రాధాన్యతనివ్వాలని కామినేని ఆస్పత్రుల సీఓఓ డాక్టర్ గాయత్రి కామినేని సూచించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వివిధ వైద్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి వచ్చే మహిళల కోసం ప్రత్యేక ప్యాకేజీలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆస్పత్రిలో కల్పిస్తున్న వైద్య సదుపాయాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక మహిళ..

మలక్‌పేట: ఒకప్పుడు గృహిణిగా వంటింటికే పరిమితమైన మహిళ, నేడు కుటుంబ బాధ్యతలతోపాటు పురుషులకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఇది నారీ శక్తికి నిదర్శనమని ఉస్మానియా యూనివర్సిటీ ఎంబీఏ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ప్రశాంత ఆత్మ అన్నారు. శనివారం దిల్‌సుఖ్‌నగర్‌లోని అవంతి పీజీ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులతోపాటు టీచర్లను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో అవంతి కళాశాలల హెచ్‌ఆర్ డైరెక్టర్ జయప్రద, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు, ఏఓ మోహన్‌రావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పురుషులతో సమానంగా మహిళలు రాణించాలి

బడంగ్‌పేట: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని డాక్టర్ పి.గాయిత్రీ, ఏఎంఎస్ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి తెలిపారు. నాదర్‌గుల్‌లోని స్ఫూర్తి ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలన్నారు. కళాశాల కార్యదర్శి ఎస్.జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు. మహిళలకు ఉన్న హక్కులను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

బడంగ్‌పేట: తుక్కుగూడ మున్సిపాలిటీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం తుక్కుగూడ కమిషనర్ బానావత్ వెంకట్రాం నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలు ఎల్.విజయ లక్ష్మి, బి.యాదమ్మ, బిల్ కలెక్టర్లు ఎన్.హేమలత, జ్యోతి, మంజుల, పారిశుధ్య సిబ్బంది డి.కలమ్మ, పి.పుష్పమ్మ, ఆర్.మాధవి, డి.లలిత, శాంతమ్మ, యాదమ్మ, కె.ఎల్లమ్మ, బి.లక్ష్మి, మంజుల, ఎల్లమ్మ కమిషనర్ వెంకట్రాం చేతుల మీదగా సత్కారం చేశారు.

మహిళలు శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలి

కందుకూరు, మార్చి 9: మహిళల శక్తి ఎంతో గొప్పదని నెహ్రూ యువకేంద్రం రాష్ట్ర డైరెక్టర్ ఏఆర్ విజయారావు తెలిపారు. శనివారం గూడూరు గేటు వద్ద 15 నుంచి 29ఏండ్ల వయస్సు గల మహిళలకు 500 మీటర్ల వరకు నారీ శక్తి ఫిట్‌నెస్ రన్ (పరుగు పందెం) నిర్వహించారు. ఇందులో గెలుపొందిన వారికి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరిత, పీడీ శేఖర్, పీఈటీ శ్రావణి, హర్సిక, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఏపీఎం కవిత, సీసీ రాజు, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
పలు రంగాల్లో రాణించిన మహిళలకు సన్మానం

దిల్‌సుఖ్‌నగర్‌లోని అవంతి పీజీ కళాశాలలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ ఎంబీఏ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ ప్రశాంత ఆత్మను అభినందిస్తున్న హెచ్‌ఆర్ డైరెక్టర్ జయప్రద, అధ్యాపకులు

ఎల్బీనగర్‌లోని కామినేని దవాఖానలో మహిళలకు ప్రత్యేక ప్యాకేజీని విడుదల చేస్తున్న ఆస్పత్రి సిబ్బంది

మహిళా దినోత్సవం సందర్భంగా తుక్కుగూడ మున్సిపల్ మహిళా సిబ్బందిని సత్కరిస్తున్న కమిషనర్ వెంకట్రాం

కల్యాణం.. కమనీయం..!

అంగరంగ వైభవంగా శివపార్వతుల పరిణయం

మన్సూరాబాద్, మార్చి 9: మహాశివరాత్రిని పురస్కరించుకుని సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని ఉమానాగలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఉదయం శివ పార్వతుల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, ఫౌండర్ జక్కిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై కల్యాణాన్ని తిలకించారు. అనంతరం ఉపవాస దీక్షలు విరమించిన భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా సహారాస్టేట్స్‌కాలనీలోని శ్రీలలితా నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం స్వామి వారిని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాపోలు విశ్వనాథ్, ప్రధాన కార్యదర్శి గంగదాసు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, విజయ, కోశాధికారి మహేశ్ రెడ్డి, కార్యవర్గసభ్యులు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో..

ఆర్కేపురం: ఆర్కేపురం డివిజన్ వాసవి కాలనీలోని వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో స్ఫటిక లింగానికి అభిషేకంతోపాటు శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, కార్యదర్శి ఐత అంజయ్యగుప్తా, కోశాధికారి టి.కృష్ణయ్య, చిలుక ఉపేందర్‌రెడ్డి, సుదర్శన్, తమ్మన శ్రీధర్, మలే అనిల్ కుమార్, మలే శ్రవణ్ తదితరులు ఉన్నారు.

మలక్‌పేట బి-బ్లాక్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

శివపార్వతుల కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

కల్యాణం నిర్వహిస్తున్న జయేందర్ ముదిరాజ్ సుమలత దంపతులు

ప్రసన్నాంజేయస్వామి ఆలయంలో..

సైదాబాద్: మలక్‌పేట బి-బ్లాక్‌లోని ప్రసన్నాంజేయ స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయంలో మహాశివుడికి మహాన్యాస పూర్వక ఏకదశ రుద్రాభిషేకం, స్వామి వారి గర్భాలయంలో లఘున్యాస రుద్రాభిషేకం, ప్రత్యేక అర్చనలు, మహాలింగోద్భవ మూర్తికి మహారుద్రాభిషేకం, అలంకరణ, మంగళ హారతి, మంత్ర పుష్పం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శివపార్వతుల కల్యాణోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎంటుటవంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

సహారాస్టేట్స్‌కాలనీలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షుడు రాపోలు విశ్వనాథ్

సెంట్రల్‌బ్యాంకు కాలనీలో అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ ఫౌండర్, చైర్మన్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి

స్ఫటిక లింగంతో గౌరిశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, ఐత అంజయ్యగుప్తా తదితరులు

కల్యాణానికి దేవాతామూర్తులను తీసుకొస్తున్న జయేందర్ ముదిరాజ్, భక్తులు

షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

లబ్ధిదారులకు షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు

సైదాబాద్, మార్చి 9 : నియోజకవర్గ పరిధిలోని పేదలకు రెండున్నర కోట్ల రూపాయలకు చెందిన 251 చెక్కులను పేద మహిళలకు అందజేశామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. శనివారం పాతబస్తీ పంజేషాలోని తన కార్యాయంలో లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైదాబాద్, అంబర్‌పేట, చార్మినార్ మండలాల పరిధిలోని కమల్‌నగర్, ఫర్హాన్‌నగర్, అంజపురా, చంచల్‌గూడ, శంకర్‌నగర్, వాహేద్‌నగర్, పాత మలక్‌పేట, అక్బర్‌బాగ్, అమీన్‌కాలనీ, సైదాబాద్, ప్రెస్ కాలనీ, సపోటా బాగ్, ముంజాజ్‌కాలనీలకు చెందిన ప్రజలకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను అందిస్తున్నామని తెలిపారు. షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాలను పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, అర్హులైన వారందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్, అంబర్‌పేట, చార్మినార్ మండలాలకు చెందిన రెవెన్యూ అధికారులు, ఎంఐఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులను గౌరవించాలి: ప్రిన్సిపాల్ అంజనీదేవి

హయత్‌నగర్ శ్రీచైతన్య స్కూల్‌లో తల్లిదండ్రులకు పాదపూజ చేస్తున్న విద్యార్థులు

హయత్‌నగర్, మార్చి9 : తల్లిదండ్రులను విద్యార్థులు గౌరవించాలని శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అంజనీదేవి అన్నారు. హయత్‌నగర్ బ్రాంచి(సాయినగర్) శ్రీచైతన్య స్కూల్‌లో శనివారం తల్లిదండ్రులకు విద్యార్థులు పాదపూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మానవ జీవన విధానం స్థిరంగా ఉండాలంటే కుటుంబ వ్యవస్థే కీలకమన్నారు. విద్యార్థులు తల్లిదండ్రుల పట్ల గౌరవం, ప్రేమ ఉన్నప్పుడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారన్నారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని, తల్లిదండ్రులను ఎలా గౌరవించాలో శ్రీచైతన్య స్కూల్ ఏజీఎం సతీశ్ వివరించారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రఘుపతి, కోఆర్డినేటర్ జితేందర్, ఆర్ఐ వెంకట్‌రెడ్డి, ఏవో ప్రమోద్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి కృషి చేయాలి

చాదర్‌ఘాట్, మార్చి 9: పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్‌ను మలక్‌పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, మలక్‌పేట ఏ బ్లాక్ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, ఓబీసీ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్ పటేల్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం శక్తి వంచనా లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు.


ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నేతలు

సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి


సీఐ సైదులుకు వినతి పత్రం అందజేస్తున్న కమలానగర్ కాలనీ వాసులు

చాదర్‌ఘాట్, మార్చి 9: చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సైదులును స్థానిక కమలానగర్ కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కమలానగర్ కాలనీ అధ్యక్షుడు దర్శనం రామస్వామి ఆధ్వర్యంలో కాలనీవాసులు సీఐ సైదులును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు దర్శనం రామస్వామి మాట్లాడుతూ.. బస్తీలో నెలకొన్న సమస్యలు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఇన్‌స్పెక్టర్‌ను కోరారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కందుకూరు, మార్చి 9: సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారుడు వేంనరేందర్‌రెడ్డి తెలిపారు. సాక్షర భారత్ మండల కో-ఆర్డినేటర్లతో పాటు గ్రామ స్థాయి కో-ఆర్డినేటర్లు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన అనంతరం తమ సమస్యలను విన్నవించారు. 10సంవత్సరాలుగా బాధ్యతలను నిర్వహిస్తున్న తమకు అనేక సమస్యలు ఉన్నాయని.. వాటన్నింటిని గుర్తించి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీ సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ల సంఘం రాష్ట్ర నాయకులు సురేశ్‌కుమార్, బర్కం వెంకటేశ్, నయూంఖాన్, భీమయ్య, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డితో కో-ఆర్డినేటర్లు

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, R.R. DISTRICT, AT L.B. NAGAR
O.S.NO. 164 OF 2024

BETWEEN:

1. Smt. Chedurupalli Vasanthi, W/o. Late Chandanam Venu, Aged 37 years, Occ: House Wife,
2. Rishir Arjun Chandanam, S/o. Late Chandanam Venu, Aged 6 years, being Minor and rep. by his natural Mother and guardian Smt. Ch.Vasanthi (Petr.No. 1). Both are R/o. Sai Residency, Flat No. 402, H.No. 7-143/10, Road No. 2A, Chandrapuri Colony, L.B. Nagar, Ranga Reddy Dist., Telangana-74. ...Plaintiffs

AND

1) The Tahsildar, Saroornagar Mandal, Ranga Reddy District.
2) All concerned ...Defendants

NOTICE

Please take notice that the above case is filed by the Plaintiff's against you/defendants, Seeking declaration of Legal Heirs of Late Chandanam Venu and the same stands posted to 02-04-2024 for your appearance either in person or through your Advocate on the above said date before the Hon'ble II Addl. Junior Civil Judge, RANGA REDDY DIST. AT L.B.NAGAR, otherwise the case will be decided as per law. Hence, this Notice.

(By order of the Hon'ble Court)

M/s. SPHRK LAW ASSOCIATES llp,
Rep. by K.Ranjith Reddy,
Narmada Ch., Advocate's,
Cell No: 9490302507.